
అమెరికా తెలుగు సంఘం, అమృత్‌కిరణ్ సంయుక్తంగా నిర్వహించిన కథలపోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

# జీవన సంధ్య

వి. భారతీ శర్మ

ఈ జీవితంలో ఋణానుబంధం ఎప్పుడు ఎవరితో ఏర్పడుతుందో తెలియదు. ఆ అనుబంధం సుఖాను భూతినే ఈయవచ్చు లేదా మనఃక్లేశాన్ని కలిగించవచ్చు.

నేను డిగ్రీ చేస్తున్న రోజులు. నాన్నగారికీ వూరు బదిలీ అయ్యింది. ఇల్లు దొరకక తిప్పలు పడుతూవుంటే నాన్నగారి ఫ్రెండ్ ఒకరు వూరి చివర భవంతి లాంటి యిల్లు వెనుక ఔట్ హౌస్‌లా వున్న ఈ చిన్న ఇల్లు చూపించారు.





ఇల్లు గలవారన్నారట " మంచివారై మాకు జతగా వుంటే చాలు. అద్దె వద్దు" అని. నాన్నగారు దానికి ఒప్పుకోలేదు. అద్దె అనిపించుకునే కొద్ది మొత్తానికి ఒప్పించి అందులో చేరాం.

ప్రహారీ చుట్టూ కొబ్బరిచెట్లూ, మల్లెలూ,మందారాలు గల ఆ ఇల్లు నాకెంతో నచ్చింది.

ఆఫీసుకీ, కాలేజీకీ దూరమైనా బస్ స్టాప్ ఇంటి దగ్గర్లోనే నని నాన్నగారు , నేనూ సంతోషపడుతుంటే, అమ్మ కరివేపాకు చెట్టు చూసి రేపట్నుంచీ సాంబార్లో బోల్డు కరివేపాకు వేసుకోవచ్చని తెగ మురిసిపోయింది.

నిశ్శబ్దంగా వున్న అంత పెద్ద ఇంట్లో ఆ బామ్మగారూ, తాతయ్యగారూ వంటరిగా ఎలా ఉంటారో ? వంటవాడు కూడా అతి నెమ్మదా అన్నట్లు అంట్లగిన్నెలు, కప్పుసాసర్ల శబ్దం కూడా కానీయడు.

ఆ తాతగారు ప్రాక్టీసులేని చెట్టుకింద లాయర్‌గా ప్రసిద్ధి చెందారనీ, ఆయన పేరు రామారావుగారనీ, బామ్మగారిపేరు అనసూయమ్మని సమాచారం సేకరించింది అమ్మ.

వరండాలో చదరంగం ఆటలో మునిగివున్న బామ్మగారూ, తాతగారూ నేను కాలేజీనుండి వస్తూ గేటుతీసిన శబ్దం విని తలెత్తి నన్ను చూసి పలకరింపుగా నవ్వేవారు.

ఆ రోజు ఆదివారం. తల స్నానం చేసి జుట్టార బెట్టుకుంటున్న నన్ను అమ్మ పిలిచి" ఈ రవ్వ కేసరి బామ్మగారికిచ్చి రావే" అంది.

మా ఇంటి వేపు వారి వంటింటి గుమ్మం. అటువెళ్ళి తలుపు తట్టాను. వంటతను నన్ను బామ్మగారి దగ్గరకి తీసుకెళ్ళాడు.

పుస్తకాల షెల్ఫ్ సర్దుతున్న బామ్మగారు నన్ను చూసి నవ్వుతూ నా చేతిలో గిన్నె ఆప్యాయంగా తీసుకుంది. నా తల వెంట్రుకల వంక మురిపెంగా చూస్తూ ఈ రోజు ఆదివారమే కదా మల్లె మొగ్గలతో పూల జడ వేయించుకో అంది.

నేను సిగ్గుపడుతూ వెళ్లబోతుంటే ఆపి అక్కడున్న కుర్చీలో కూర్చోపెట్టి తన పనిలో లీనమయ్యింది. నా కలా కూర్చో బుద్ధేయలేదు. ఆమె వెనగ్గా వెళ్ళి పుస్తకా లందించాను. ఆమె వెనక్కి తిరిగి చూసింది . ఆమె కన్నుల్లో సన్నని నీటి తడి!

అక్కడే వున్న ఫోటో స్టాండులో ఇంచుమించు ఒకేలా వున్న ఇద్దరి యువకుల ఫోటోలు !ఒకరికి మీసాలున్నాయి. ఇంకొకరికి లేవు.

నా చూపులు వాటిపై నిలపడం గమనించిన బామ్మగారంది "అవి మా పెద్దోడి , చిన్నోడి ఫోటోలు ."

నేను సిగ్గుపడి వెంటనే నా దృష్టి అటునుండి త్రిప్పుకున్నాను. అమ్మకీ బామ్మగారికీ చాలా పరిచయం అయ్యింది.

ఓ రోజు రాత్రి భోజనం చేసి విశ్రాంతిగా కూర్చున్న నాన్నగారికి వక్కపొడి అందిస్తూ అంది అమ్మ "మీకో శుభవార్త!"

నాన్నగారు ఏమిటన్నట్లు చూశారు అమ్మవంక.

"మీకు తెలుసుగా పిన్నిగారి పెద్దబ్బాయి అమెరికాలో డాక్టరని ! వారి బంధువులమ్మాయితో పెళ్ళి నిశ్చయ మయ్యిందట. రేపోస్తా మాపోస్తానని దాటేస్తున్నాడట?"

"అయితే ఇదా శుభవార్తా ? " అన్నారు నాన్నగారు నవ్వుతూ. అది కాదండీ! ఆచిన్నబ్బాయి వున్నాడు కదా దుర్కెలా లో మెకానిక్ ఇంజనీరు అని చెప్పారు చూడండి. అతనికి మన భావనను చేసుకుంటామని పిన్నిగారు అన్నారు. "

"అంత వున్న వాళ్లతో మనం సరితూగగలమా శారదా ?"

"పిన్నిగారికి మన గురించి అంతా తెలుసు. మన కట్నకానుకలు వద్దట. మన మంచితనం, అమ్మాయి అణుకువ, అందం వాళ్ళకి నచ్చాయట. "

"బావుంది , ఆ అబ్బాయికి అమ్మాయి నచ్చొద్దు ?"

"వాళ్ళ పిల్లలమీద అంత నమ్మకం లేందే అలా చెప్తుందా? ఆ ఫోటోలు చూస్తేనే తెలుస్తోంది. రత్నాలను కొండి. పైగా బుద్ధిమంతులట. మాట జవదాటరట."

"ప్రతి తల్లీ,దండ్రీ అలాగే అనుకుంటారు శారదా. తమ పిల్లలు బుద్ధిమంతులూ,మా మాట జవదాటరనీ"

"ఇంతకీ మీరనేదేమిటీ ? వాళ్ళు మంచోళ్ళు కారని మీకెలాతెలుసూ ? "

" పిచ్చి శారదా. మంచీ చెడూ నేననటంలేదు. డాక్టర్ చదువుకి అమెరికా వెళ్ళినవాడు చదువైనా తిరిగిరాక పోవటం, అక్కడే సంపాదన ఎక్కువనీ , ఇండియాలో ఏముందనీ అనటం అర్థం కావటం లేదూ ? రామారావు గారు నాతో బాధపడూతూ చెప్పారు. ఇక చిన్నోడంటావ్ ఇండియాలోనే ఉంటూ ఏడాదికోసారి వస్తాడు ఈ వృద్ధుల్ని చూడటానికి ."

"పెళ్ళీ , పేరంటం అయితే వాళ్ళకే అన్నీ తెలుస్తాయ్ లెండి. మనవళ్ళనన్నా వీళ్ల దగ్గర వుంచకపోతారా? నిజంగా ఈ పెళ్లే ఖాయమైతే మన భావన అదృష్టవంతురాలు. పిన్నిగారన్నారు బుర్రమీసాలున్నా , వాడి మనస్సు నవనీతమమ్మా అని . చూస్తే అలాగే అనిపిస్తుంది. రేపే మీకు ఫోటో తెచ్చి చూపిస్తాను" అంది అమ్మ

ఆ ఫోటో లోని బుర్రమీసాలబ్బాయిని ఎప్పుడు చూడాలా అని నా తొలి వయస్సు చిలిపితనపు మానసం పరుగులు తీసింది ఆ రాత్రి.

ముచ్చటగా నా జడలో మల్లెలు తురుముతున్న బామ్మగారిఅప్యాయతకు నా తనువు పులకించిపోయేది. ఆమె నా అత్తగారు కదా అనిపించేది.

ఇప్పుడు ఆ ఇల్లు నాదే అనిపిస్తుంది. ఫోటోని దొంగచాటుగా ఎన్ని సార్లు చూశానో! ఆ మీసాలబ్బాయి కన్ను గీటుతూ నాతో డూయెట్లు పాడేవాడు నా కలల్లో. నాకు చాలా చనువయ్యింది బామ్మగారితో. కాలేజీ నుండి రాగానే వారి తోనే నా కాలక్షేపం. నేను లేకుండా చదరంగం ఆట కుదరటం లేదువారికి. ప్రతి సారి బామ్మగారికి ఓడించే తాతగారి పప్పులుకడటంలేదిప్పుడు.

ఒక్కోరోజు సాయింత్రం వాకింగ్‌కి తీసుకెళ్ళేదాన్ని వారిని . నిర్మానుష్యంగా వున్న రోడ్డుమీద మా ముగ్గురి కేరింతలు మాత్రమే వినపడేవి.

నే వచ్చేవరకు వాళ్ళు టీ కూడా తాగరు. నేనే ముగ్గురికి టీ చేసుకు తీసుకొచ్చేదాన్ని. కలిసి సరదాగా తాగేవాళ్ళం.

అవి నవరాత్రులు. అమ్మా, నేనూ గుడికెళ్ళి వచ్చాం. బామ్మగారిల్లు కళకళ్ళాడుతుంది. ఇంటినిండా దీపాలు! ఎవరో వచ్చుంటారు.

ప్రసాదం ఇచ్చి రమ్మంది అమ్మ. నాకెందుకో సిగ్గుగా వుంది. వాళ్ళ చిన్నబ్బాయి వచ్చుంటాడేమో?

వంటింటి ద్వారం నుండి లోపలికెళ్ళాను. హాల్లోని దృశ్యం నన్ను చకితను చేసింది. అక్కడి నిశ్శబ్దాన్ని చీలుస్తూ ఆ మీసాలబ్బాయి అంటున్నాడు.


"నన్ను క్షమించండమ్మా. మీకు చెప్పకుండా పెళ్ళి చేసుకోవటం పొరపాటే. చెబితే మీరు ఈ పెళ్ళికి వప్పుకోరు .అందుకే రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నాను. షీలా నన్నొదిలి ఒక్కక్షణం కూడా వుండలేదు. "

అతని పక్కనే ఓ అందమైన అమ్మాయి పంజాబీ దుస్తులు ధరించి వుంది. ఆమె షీలా కావచ్చు.

బామ్మగారూ ,తాతయ్యగారూ చలనం లేకుండా కూర్చుని వున్నారు.

నన్ను ఎవరూ గమనించలేదు. ప్రసాదం అక్కడ వుంచి వచ్చేశాను నిశ్శబ్దంగా.

నా అందాలహరివిల్లు విరిగిపోయింది.ఆ మీసాల బ్బాయి బొమ్మ ముక్కలు ముక్కలుగా నా హృదయం నుండి వేరు చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాను.




ఎల్ది సంతోష్,(కార్టూనిస్ట్), ఇంటి నెం. 3-6-62, కమ్మదుపెంట, పంచాయతి చింత, కోరుట్ల కరీంనగర్

జీవితంలో అదో విచిత్రానుభవం! నాలాగా చిత్రాన్ని చూసి ప్రేమించిన పిచ్చిపిల్ల మరొకరుండరేమో!

ఆ మీసాలబ్బాయి తల్లిదండ్రులెంత బ్రతిమిలాడినా వినక తనని విడిచి వుండలేని షీలాతో వెళ్ళిపోయాడు. తాతయ్యగారికి జ్వరమని తెలిసింది. మనస్సు వూరుకోలేదు. వెళ్లాను. నన్ను చూసి నీరసంగా నవ్వారు. బామ్మగారు నా వంక చూడటానికి సిగ్గు పడుతున్నారు.

నేనే వారిలోని అంతర మథనాన్ని పారదోలుతూ మాటలు కలిపాను.

మళ్ళీ మా ఆటలూ, వాకింగ్ రొటీన్ పర్క్‌లా మారిపోయినయ్.

నేను వారితో అంత చనువుగా వుండటం అమ్మకి నచ్చలేదు.

నాకు వారిలో ఏదో ఆత్మీయత కనబడేది. నేను దానిని వదులుకోలేకపోతున్నాను. వాళ్ళు నా వాళ్ళలాగే కనపడుతున్నారు.

తాతయ్యగారు నాన్నగారితో అన్నారట మా పెద్దోడు కొద్దిరోజుల్లో వస్తున్నాడు. నిన్ననే ఫోన్‌లో మాట్లాడాను. ఏమీ అనుకోనంటే మీ భావనను వాడికిస్తే మేము అదృష్టవంతులం.

నా హృదయానికి ఆ బొమ్మను చెరిపి ఈ బొమ్మన అతికించుకోడటం నాకు ఏ మాత్రం ఇష్టం లేదు.

కొద్దిరోజుల్లో వారి ఆ సంబరమూ ముగిసింది. ఓ శుభోదయాన భార్య సోఫియాను వెంటపెట్టుకుని ఆ మీసాలులేని పెద్దబ్బాయి వచ్చాడు.

బామ్మగారు శిలా ప్రతిమే అయ్యింది. తాతగారు అగ్గిమీద గుగ్గిలంలా మండిపోయారు.

హిందూ పద్ధతిలో వారికాళ్ళకు నమస్కరించిన సోఫియాను ఆప్యాయంగా గుండెలకు హత్తుకుంది బామ్మగారు.

సోఫియాతో నేను చాలా చనువుగా తిరిగాను. తాతగారూ, బామ్మగారూ నాతో ఎప్పటిలా మాట్లాడలేకపోతున్నారు. వారిలోని అలజడిని నేను గమనించాను.

ఇండియాలోనే వుందామంది సోఫియా భర్తతో. కానీ ఆ డబ్బుమనిషి ఒప్పుకోలేదు. వృద్ధులైన తల్లిదండ్రులనైనా వదులుకుంటాడు కానీ డబ్బును వదులుకోలేడు. ఇక్కడి సంపాదనకు అక్కడి సంపాదన రెట్టింపు మరి!

మీరే మాతోరండి అన్నాడు కొడుకు.తన మాతృభూమి మీదే చివరి రోజుల గడపాలన్నారు తాతయ్యగారు.

తండ్రీకొడుకులకు వాగ్వివాదం జరిగింది. వారిరువురినీ బామ్మగారు శాంత పరిచారు.

తాతయ్యగారు సముద్రులైతే ,బామ్మగారు చెలియలికట్ట!వారిని చూసి నాకు కన్నీరాగింది కాదు.

జీవితంలో పిల్లల్ని కని వారేమి పొందారు?వారివున్నతి

## మనీ మనిషి

పువ్వులెన్నో గ్రుచ్చి దండగా మార్చితి
ఊహలెన్నో చేర్చి ఒక రూపమిస్తి,
నా ఊహలకోవెలలో ఒక దేవుణ్ణి నిల్పుకొంటి.
ఆ దేవుడెవరో కాదు నా పతిదేవుడు!

భర్త దేవునితో సమానమని
భర్త లేని బ్రతుకు
సువాసన లేని కుసుమమని,
నిన్ను ప్రేమించి పెళ్ళాడితి!
కానీ.....
త్వరలోనే తెలిసికొంటి
నీవు మనిషివి కావు
మనీని, కోంక్షించే
మనీ'హ'వని!

నానక్‌సింగ్,
బురుడ్‌గల్లి, నిజామాబాద్.

కోసం పెద్దచదువులు చెప్పించటం అన్యాయమా ?

పెద్దవయస్సులో వారిని వంటరివారిని చేయటం వాళ్ళ ధర్మమా? చదువుతో సంస్కారం రావాలి. స్వార్థంకాదు.

ఈ విషయంలో అమ్మానాన్నగారూ చాలా అదృష్టవంతులు. డబ్బులేక అన్నయ్యకు పెద్ద చదువులు చెప్పించలేకపోయారు. అన్నయ్య టీచర్‌గా స్థిరపడ్డాడు. వదినా, అన్నయ్యా నాన్నగారినీ అమ్మనూ చాలా గౌరవంగా చూసుకుంటారు.

నాకిప్పుడనిపిస్తోంది.. అందరూ అలా ఉంటారని కాదు గాని , వున్న పొలం అమ్మి అన్నయ్యని పెద్ద వుద్యోగస్థున్ని చేయని నాన్నగారు చాలా అదృష్టవంతులు అని .

వాళ్ళు వెళ్ళినప్పటినుండి బామ్మగారు నలతగా వుంటున్నారు. శలవులు రావటంవలన ఎక్కువ భాగం వారితోనే గడుపుతున్నాను.

తాతయ్యగారినీ బామ్మగారినీ నవ్వించటానికి ప్రయత్నిస్తూ, నేను ఎల్.ఎల్.బి. చేస్తున్నాను కదా తాతయ్యగారి 'లా' పుస్తకాలన్నీ నావే అని.

"ఆ..అవి చదివి తాతయ్యగారిలాగే చెట్టుకింద ప్లీడర్‌వి కా" అని అనేది వెటకారంగా బామ్మగారు.

కాస్త చలనం వచ్చింది వారిలో . కాలం తెచ్చే మార్పు అలాంటిది!

సడన్‌గా నాన్నగారికి ట్రాన్స్‌ఫర్ అయ్యింది. అది నాన్న గారు కావాలనీ చేయించుకున్నట్లు గమినించాను. రెండు రోజుల్లో మేము వెళ్ళి పోతామనగా బామ్మగారు అమ్మను పిలిచి గంధం చెక్కతో చేసిన చిన్నపెట్టెఒకటి చేతికిస్తూ అంది " ఇవి భావన'కు మా కానుక !కాదనవద్దు శారదమ్మా'.

అవి నగలు అని గ్రహించిన అమ్మ వాటిని తీసుకోలేదు. "అంత పెద్ద బహుమానం తీసుకునే అంతస్తు మాకు లేదు పిన్నీ" అంది.

ఆ మాటతో బామ్మగారు ప్రాన్పడిపోయారు. కాస్సేపు చలనం లేకుండా అలా నిలబడి, తేరుకుని "అవి మీకు కాదు, నా మనుమరాలు భావనకు " అంది ముఖంమీద నవ్వు పులుముకుని . అమ్మ ఏమనుకుందో మరి "వారి కిష్టమైతే వుంచుకుంటాము" అని వాటిని అందుకుంది. సామానంతా పంపించేశారు. ఈ రాత్రి పదిగంటల ఎక్స్‌ప్రెస్‌కు మా ప్రయాణం.

"అమ్మా, మీతో రాను. తాతయ్యగారూ, బామ్మగారి దగ్గరే వుంటాను "అన్నాను.

నా మాటలకు అమ్మ తెల్లబోయింది. "పాపిష్టిదాన్లా మాట్లాడకు. నాన్నగారు వింటే వుగ్రులవుతారు. ఎదిగిన ఆడపిల్లవి పరాయింట్లో వుండటానికి సిగ్గులేదూ? "

"ఇది పరాయిల్లా? తాతగారు, బామ్మగారూ నాకు పరాయి వాళ్ళలా అనిపించరమ్మా".

"ఛీ. నీకూ వాళ్ళకూ ఏమిటే సంబంధం? నీ అత్తగారా? లేక నీ స్వయానా తాతముత్తాతలా? "

అమ్మకు నేనెలా చెప్పాలి? వాళ్ళు నాకేవుతారని చెప్పాలి? వారికీ నాకూ వున్న అనుబంధంఏమని విడమరిచి చెప్పాలో నా చిన్న మనస్సుకు తోచలేదు. ఏడుపు మాత్రం వచ్చేసింది. వెక్కివెక్కి ఏడ్చేశాను.

"భావనా!" నా ఎదురుగా బామ్మగారు! ఒక్కసారిగా లేచి ఆమెను అల్లుకు పోయాను.

అమ్మ ఆమె రాకకు తొట్రుపడుతూ ఆసనం కోసం వెతుకుతుంటే "వద్దు శారదమ్మా! నిలబడే వుంటా! మిమ్మల్ని పలకరించి పోవాలని వచ్చా" అని నా తల గోముగా నిమురుతూ "పిచ్చిపిల్లా ఏడుస్తున్నావా? రేపు అత్తవారింటికి వెళ్లవూ ?లా చదివి పెద్దలాయర్‌వి కావాలి! ఏదీ నవ్వూ ..." అంటూ సముదాయించింది.

గేటు ముందు గుర్రబ్బండి ఆగి వుంది. మేము బామ్మగారు,తాతయ్యగారి వద్దనుండి వీడ్కోలు తీసుకుని బయలు దేరాము.

మాబండి కనుమరుగయ్యేవరకూ వాళ్ళా వరండాలో నిలబడి చేతులూపుతూ వుండటం ఆ సన్నని లైటు కాంతిలో నాకు కనపడుతూనే వుంది.

**వి.భారతీశర్మ,**
వేల్పూరు.